క్లుప్తంగా

జాగ్రత్తలు పాటించాలి



స్టాప్ డయేరియాపై నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ

రాజాం సిటీ: ప్రస్తుతం వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ జె. రామప్పలనాయుడు అన్నారు. పట్టణ పరిధిలోని తెలగావీధిలో స్టాప్ డయేరియా కార్యక్రమంపు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఏఈ భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీ



చాటాయివలసలో ఎరువులు పంపిణీ చేస్తున్న అధికారులు

రేగిడి : మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు అవసరమైన డీఏపీ, యూరియా వంటి ఎరువులను రైతుసేవా కేంద్రాల ద్వారా రైతులకు అందించామని మండల వ్యవసాయశాఖ అధికారి జి.మురళీకృష్ణ అన్నారు. మండలంలోని చాటాయివలస, అంబఖండి, తదితర గ్రామాల్లో యూరియా పంపిణీని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ విజయలక్ష్మి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

పూడికల తొలగింపు



తోటపల్లి కాలువలో జేసీబీ సాయంతో పూడికల తొలగింపు

వంగర: మండల పరిధిలోని తోటపల్లి కుడి ప్రధాన కాలువలో పూడికలు తొలగిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో కొప్పరవలస, బంగారువలస గ్రామాల సమీపంలో కాలువలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, పూడికలను జేసీబీ సహాయంతో గురువారం తొలగించారు. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పొంగిపొర్లుతున్న సాయన్నగెడ్డ



వాసుదేవపట్నం వద్ద పొంగి పొర్లుతున్న సాయన్నగెడ్డ

సంతకవిటి: మండల పరిధిలో ప్రవహిస్తున్న సాయన్నగెడ్డ పొంగి పొర్లుతోంది. ఆధునీకరణ పనులు చేపట్టకపోవడంతో గెడ్డ పొంగుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామారాయపురం వద్ద పంట పొలాలు నీట మునిగాయి. నాట్లు వేయకముందే పొలాలు నీటమునగడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బొబ్బిలి పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

బొబ్బిలి: బొబ్బిలి పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక కర్మేలు ప్రార్థనా మందిరంలో పెద్దలు, సంఘ సభ్యుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. నూతన ఫెలోషిప్ చైర్మన్‌గా వి. విజయకుమార్ శర్మ, అధ్యక్షుడిగా సీహెచ్ జయరాజు(నాగరాజు), ఉపాధ్యక్షుడిగా జి. సామ్యేలు, కార్యదర్శిగా పీఎం ఫ్రాన్సిస్, ఉపకార్యదర్శిగా తోట రాజేష్, కోశాధికారిగా డి. సామ్యేలు, ఉప కోశాధికారిగా సైమన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రసాద్, పి. గోపాలం, బి. జన్‌బాబు, రామకృష్ణ, ఫెలోషిప్ నాయకులు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్ల పంపిణీ

రాజాం : మండలంలోని పెనుబాక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ బండి బోడమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు బింగి కోటేశ్వరి విద్యార్థులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

‘గ్రామ సందర్శన’తో సమస్యల పరిష్కారం

● జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు



తెర్లాం: అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయశాఖ జె.డి రామారావు, మండల అధికారులు

తెర్లాం: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు గ్రామ సందర్శన కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్, మండల నోడల్ అధికారి వీటీ రామారావు అన్నారు. మండలంలోని పణుకువలస పంచాయతీలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి, ఎంపీడీఓ మధుసూదనరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులంతా గ్రామ సచివాలయం, రైతుసేవా కేంద్రం, విలేజ్ క్లినిక్, ప్రాథమిక పాఠశాలలో పీఎం పోషణ గోరుముద్ద పథకాన్ని, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ వీటీ రామారావు మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గురువారం మండలంలోని ఒక పంచాయతీలో గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గ్రామస్థాయి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ చందక సత్యనారాయణ, మండల వ్యవసాయాధికారి జి.సునీల్‌కుమార్, ఎంఈఓ త్రినాథరావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..

రేగిడి: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని పనసలవలస గ్రామస్తులు కోరారు. మండలంలో పనసలవలసలో గ్రామ సందరర్శన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ నోడల్ అధికారి ఎ.కల్యాణ చక్రవర్తి, ఎంపీడీఓ శ్యామలాకుమారి, తహసీల్దార్ రాములమ్మ, తదితరులు గ్రామానికి చేరుకుని ప్రజా సమస్యలపై ఆరా తీశారు. పశువుల ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకుందని, కొర్లవలస రోడ్డు అధ్వానంగా ఉందని, తోటపల్లి కాలువ నుంచి నీరు రావడంలేదని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

మగ్గూరులో..

వంగర: మండలంలోని మగ్గూరులో గ్రామసందర్శన కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కలెక్టర్ కె.సందీప్ ఆధ్వర్యంలో అధికారుల బృందం స్థానిక ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సచివాలయాలను సందర్శించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో పోలిరెడ్డి రమేష్, తహశీల్దార్ చిరంజీవి, ఎంపీడీఓ సాల్మన్‌రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాలాడలో..

సంతకవిటి: మండలంలోని తాలాడలో నోడల్ అధికారి బి. సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సచివాలయం, రైతుసేవా కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కనకల సన్యాసినాయుడు, సర్పంచ్ వి.గౌరి, ఎంపీడీఓ జి.పైడితల్లి, తహసీల్దార్ తిరుమలరావు, వైద్యాధికారి యు.నాగేంద్ర ప్రసాద్, ఎంఈఓ-2 సీహెచ్ భాస్కరరావు, ఈఓపీఆర్‌డీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురవాంలో..

రాజాం : మండలంలోని గురవాం గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ ఎం. సుమబాల, ఎంపీడీఓ వి. శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్‌కే రాజు, తదితరులు గ్రామంలో పర్యటించి సమస్యలపై ఆరాతీశారు. అలాగే గ్రామ సచివాలయం, రైతుసేవా కేంద్రాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అక్కడి నుంచి ప్రభుత్వ కేజీబీవీకి చేరుకుని మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రవీణ్‌కుమార్, పలుశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తనిఖీలకే పరిమితం..

బాడంగి: మండలంలోని రేజేరులో జరిగిన గ్రామసందర్శన కేవలం తనిఖీలకే పరిమితమైంది. అధికారులు గ్రామసచివాలయానికి చేరుకోగానే సర్పంచ్ బొమ్మినాయుని వెంకటనాయుడు, వైస్ ఎంపీపీ రమేష్, మండల రైతు సలహా సంఘ అధ్యక్షుడు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ రామునాయుడు, మాజీ ఎంపీపీ జగన్నాథనాయుడు, తదితరులు వారికి స్వాగతం పలికారు. వీరితో అధికారులు ఫొటోలు దిగి అనంతరం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, రేషన్ డిపోలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సూర్యచంద్రరావుతో పాటు ఎంపీడీఓ ఆంజనేయులు, ఈఓపీఆర్‌డీ సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బాడంగి: రేజేరు గ్రామసభలో మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ సూర్యచంద్రరావు



వంగర: మగ్గూరు పాఠశాలలో విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ కె.సందీప్



సంతకవిటి: గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరిస్తున్న మండల నోడల్ అధికారి బి.సుధాకర్



బొబ్బిలి రూరల్: మధ్యాహ్నభోజనాలను పరిశీలిస్తున్న నోడల్ ఆఫీసర్ మధుసూదన్



రాజాం : గురవాం కేజీబీవీలో మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలిస్తున్న నోడల్ ఆఫీసర్ సుమబాల

రహదారులు, కాలువలు నిర్మించండి

బొబ్బిలిరూరల్: గ్రామంలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మెట్టవలస గ్రామ ప్రజలు అధికారులను కోరారు. గ్రామసందర్శన కార్యక్రమంలో భాగంగా నోడల్ అధికారి కె. మధుసూదన్, ఎంపీడీఓ పి.రవికుమార్, తహసీల్దార్ త్రినాథనాయుడు, తదితరులు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సచివాలయాలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవ, ఎంఈఓ లక్ష్మణరావు, ఏఓ శ్యామ్‌సుందర్, జేఈ శ్రావణ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ‘స్పందన’



సైనికుడి సమస్యలను తెలుసుకుంటున్న సంక్షేమాధికారి సత్యప్రసాద్

బొబ్బిలి: బొబ్బిలి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సైనికుల సమస్యల పరిష్కారానికి జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెప్టెన్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం బొబ్బిలిలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సైనికుల కార్యాలయానికి వచ్చి సమస్యలను అధికారికి తెలియజేశారు. స్వయంగా రాలేని వారి ఇళ్లకు సంక్షేమాధికారి సత్యప్రసాద్ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రేవళ్ల కిరణ్‌కుమార్, ఎ.గోవిందనాయుడు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్, శివ, ఎస్. పోలయ్య, ఎస్ఆర్ మోహనరావు, సీహెచ్ డేవిడ్, ఎం. రామినాయుడు, ఎం. ధర్మారావు, రెడ్డి రామకృష్ణ, పి. రవి, ఎం. బంగారినాయుడు, పి. సురేష్‌బాబు, వీఎస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



బొబ్బిలి: మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

● డీఎస్పీ శ్రీనివాసరావు

బొబ్బిలి: ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డీఎస్పీ పి. శ్రీనివాసరావు అన్నారు. మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగేటప్పుడు తలకు దెబ్బతగలకుండా హెల్మెట్ రక్షిస్తుందన్నారు. దీని వల్ల ప్రాణాలకు ప్రమాదం ఉండదని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసు నమోదు చేస్తామని చెప్పారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా మోటార్‌బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ ఎం. నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్‌కుమార్, ఎస్సై జి. లోవరాజు, కోర్టు సూపరింటెండెంట్ ఎ. ప్రభాకరరావు, ఎల్వీ ప్రసన్నకుమార్, సత్యనారాయణ, సింహాచలం, గొర్లె కృష్ణ, టి. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



రాజాం సిటీ: హెల్మెట్‌పై అవగాహనా ర్యాలీ

హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ

రాజాం సిటీ: వాహనదారులు హెల్మెట్ వినియోగంపై పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. గురువారం స్థానిక సీనియర్, జూనియర్ కోర్టుల సముదాయం నుంచి ఈ ర్యాలీ అంబేడ్కర్ కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ద్విచక్రవాహనదారులంతా తమ క్షేమంతో పాటు కుటుంబ సభ్యుల కోసమైనా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల్లో ప్రాణాలతో బయటపడవచ్చన్నారు. అలాగే రోడ్డు భద్రతా నిబంధనలు కూడా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పీఎస్‌వీబీ కృష్ణసాయితేజ, టౌన్, రూరల్ సీఐలు డి.మోహనరావు, ఎస్.శ్రీనివాసరావు, ఎంవీఐ ఎస్.రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కె.రామినాయుడు, ఆర్‌ఈసీహెచ్ జయదేవ్, రెడ్‌క్రాస్ అధ్యక్షుడు కొత్తా సాయి ప్రశాంత్‌కుమార్, మానవతా సంస్థ అధ్యక్షుడు బీవీ అచ్యుత్‌కుమార్, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా

● జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి మధుసూదన్



విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్‌ఓ మధుసూదన్

బొబ్బిలి రూరల్: ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తరలిస్తూ ఎవరైనా పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి కె మధుసూదన్ హెచ్చరించారు. మండలంలోని మెట్టవలస గ్రామ సచివాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కార్డుదారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొని అక్రమార్గంలో తరలించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. బియ్యం తరలిస్తూ వాహనం పట్టుబడితే సీజ్ చేస్తామని తెలిపారు. గత రెండేళ్లలో 2 వేల క్వింటాళ్ల బియ్యాన్ని, పలు వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. ఇంకా 62 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లాలో 5.83 లక్షల మంది రేషన్‌కార్డుదారులున్నారని వారికి 1249 డిపోల ద్వారా కేవలం బియ్యం మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. కందిపప్పు, పంచదార పంపిణీపై ప్రభుత్వం నుంచి సమాచారం లేదని చెప్పారు. ప్రస్తుతానికి రైతుబజార్ల ద్వారా కందిపప్పును రూ.160, బీపీటీ రైస్‌ను 49 రూపాయలకు అందిస్తున్నామన్నారు.

నివాళులు..



సత్యారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి: పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ సత్యారావు అంత్యక్రియలు గురువారం జరిగాయి. అంతకుముందు సత్యారావు పార్థివదేహాన్ని ఎమ్మెల్యే బేబినాయన, జనసేన ఇన్‌చార్జ్ గిరడ అప్పలస్వామి, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు



ఐడీ కార్డులు చూపిస్తున్న విద్యార్థులు

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధి పొనుగుటివలస ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు శివరామాంజనేయ యువజన సంఘ సభ్యుడు ఆర్.శ్రీనివాసరావు ఐడీ కార్డులు సమకూర్చారు. ఈ కార్డులను గురువారం విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పడవల విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నూకరాజు, తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

● ప్రత్యేకాధికారి గోవిందరావు



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి గోవిందరావు

రామభద్రపురం: ప్రజా సమస్యల పరిష్కారంపై గ్రామ, మండల స్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి గోవిందరావు అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు భవనంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, తహసీల్దార్ సులోచనరాణితో కలిసి గ్రామ, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సందర్శనలో ఆయా గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం కొండకెంగువలో జరిగిన గ్రామసందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

రాజాం: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తున్నట్లు మున్సిపల్ హెల్త్ అండ్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్ తెలిపారు. పలు వార్డుల్లో మున్సిపల్ కార్మికులతో యాంటీ లార్వా ఆపరేషన్‌లో భాగంగా మలాథియాన్ ద్రావణాన్ని స్ప్రే చేయించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

తల్లిపాలతో ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ శశికళ

రేగిడి: తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శశికళ అన్నారు. మండలంలోని లచ్చారాయపురం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం వల్ల కలిగే ఉపయోగాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు ఎటువంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కె.నాగమణి, హేమలత, కళావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీదేవిగా గాయత్రీమాత



కూరగాయల అలంకరణలో గాయత్రీదేవి

రాజాం : మున్సిపాలిటీ పరిధి చీపురుపల్లి రోడ్డులో వెలిసిన వేదమాత గాయత్రీదేవి ఆషాఢమాసం సందర్భంగా గురువారం శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. ఈ మేరకు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు జగదీశ్వరరావు శర్మ, ఆలయ ధర్మకర్త కొండవీటి వివేకానందరావు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 160కే కిలో కందిపప్పు



కందిపప్పు విక్రయిస్తున్న ప్రత్యేకాధికారి గోవిందరావు, ఎంపీటీసీ సభ్యుడు వసంతుల తిరుపతిరావు, తహసీల్దార్ సులోచనారాణి

రామభద్రపురం: మండల కేంద్రంలోని తెర్లాం షావుకారు దుకాణంలో ఏర్పాటు చేసిన కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రత్యేకాధికారి గోవిందరావు, ఎంపీటీసీ సభ్యుడు వసంతుల తిరుపతిరావు, తహసీల్దార్ సులోచరాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలో కందిపప్పు 160 రూపాయలకే విక్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బహిరంగ మార్కెట్‌లో కిలో కందిపప్పు 181 రూపాయలు పలుకుతుండగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో రూ. 160కే విక్రయిస్తున్నట్లు చెప్పారు. అలాగే సాంబమసూరి బియ్యం కూడా తక్కువ ధరకే విక్రయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ ధనలక్ష్మి, ఎంఈఓ తిరుమలప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు



తెర్లాం: కాగాంలో కాలువల్లో పూడిక, రోడ్డు పక్కన ఉన్న పిచ్చిమొక్కలు తొలగిస్తున్న కార్మికులు

తెర్లాం/వంగర : వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. తెర్లాం మండలంలోని గంగన్నపాడు, కాగాం, కవిరాయునివలస, తదితర గ్రామాల్లో ఎంపీడీఓ బి. మధుసూదనరావు, ఈఓపీఆర్‌డీ నీలిమ ఆదేశాల మేరకు గురువారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కాలువల్లో మురుగు తీయడంతో పాటు తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేశారు. వంగర మండల పరిధిలోని కొప్పరలో పంచాయతీ కార్యదర్శి సవలాపురపు రామారావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు.